నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
27 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# వైద్యుల నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి








**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్**
పల్నాడు జిల్లా, సత్తెనపల్లి అనన్య ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యుల నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. మృతుని భార్య, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామానికి చెందిన పత్తిపాటి ప్రసాద్ (44) ఛాతి నొప్పిగా ఉందని సత్తెనపల్లి పట్టణంలోని అనన్య ఆసుపత్రికి వచ్చారు. అయితే చికిత్స చేయకుండా రెండు గంటలు హైడ్రామా చేసిన అనన్య హాస్పిటల్స్ సిబ్బంది. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ప్రసాద్‌కు చికిత్స చేశారు. రెండవ ఇంజక్షన్ వికటించటంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారని బంధువులు ఆరోపించారు. కేవలం వైద్యుల నిర్లక్ష్య కారణంగా ప్రసాదు **మిగతా 3వ పేజీలో**



## తెలుగువారి ప్రతిభకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

- ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి 8 మందికి గుర్తింపు
- దేశవ్యాప్తంగా 36 మంది ఎంపిక

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగువారి ప్రతిభ ప్రపంచమంతా వ్యాప్తి గుర్తింపు పొందిందని ప్రముఖ సామాజికవేత్త బుల్లితెర ఉత్తమ చిత్ర దర్శక అవార్డు గ్రహీత డాక్టర్ గనగళ్ల విజయ్ కుమార్ అన్నారు, ఆదివారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఫరీదాబాదులో జరిగిన ఎం బి ఆర్ గౌరవ డాక్టరేట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు, అన్ని రంగాల్లోనూ ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగు ప్రతిభావంతులు తమ ప్రత్యేకతను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నారని వివరించారు ప్రతి వ్యక్తిలోనూ విశేష గుణాలు ఉంటాయని వాటిని గుర్తించి ప్రయత్నిస్తే ప్రతి వ్యక్తి ఒక శక్తిగా మారతారని అభిప్రాయపడ్డారు, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు **మిగతా 3వ పేజీలో**

- ముస్లిం సమాజానికి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు
- ముస్లింలకు జగన్ హయాంలోనే మేలు
- మేయర్ కావటి మనోహర్
- మైనారిటీల జీవన ప్రమాణాల మెరుగుకు సీఎం కృషి
- ఎమ్మెల్యే మద్దాళి గిరి



## నాడు అండగా నిలిచారు
# నేడు ఆశీర్వదించండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం దుష్ట శక్తులన్నీ ఏకమై జగన్‌ను ఒంటరి చేసి వేధించిన సమయంలో ముస్లిం సమాజం యావత్తు నాడు జగన్ వెన్నంటి నడిచారని.. అందుకే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి ముస్లిం మైనారిటీలను అన్ని రంగాలలో ముందు వరుసలోకి తెచ్చేందుకు సీఎం కంకణం కట్టుకున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం ముస్లిం మైనారిటీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలే కాక అగ్రవర్ణాలలోని నిరుపేదల సంక్షేమం, అభ్యున్నతికై సుపరిపాలన అందిస్తున్న జగన్‌కు వ్యతిరేకంగా పెత్తందారుల తరుపున దుష్ట శక్తులన్నీ మళ్ళీ దండు కట్టి ఎలాగైనా ఓడించాలని కుట్ర పన్నుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తమ ప్రయోజనాల పరిరక్షణకు పూనుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలిచి ఆశీర్వదించాలని ముస్లిం సమాజానికి లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా వెనుక ఉన్న స్థలంలో ఇస్లామిక్ కౌన్సిల్ హాల్, లైబ్రరీ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో మొదటి శ్లాబు పనులకు గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాలి గిరి, ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆదివారం లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన **మిగతా 3వ పేజీలో**

## కుల మతాలు వీడి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగబద్ధంగా కులమతాలు వీడి కలిసి మెలిసి ఉండాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు నంబూరు శంకరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడు తూదేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదిం చబడిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాం గ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాం గబద్ధంగా అందరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండ లంలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జ్ వడ్లమూడి అప్పారావు యూనిట్ ఇంచార్జ్ మక్కెన సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు గ్రామం లోని ఇంటింటికి తిరిగి తెదేపా విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. ఆన్లైన్ రిజిస్టర్ నిర్వహించి మేనిఫెస్టో వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, ముంతాజ్, మండల సీనియర్ నాయకు లు మాజీ సొసైటీ అధ్యక్షులు వట్టికూటి శివరా మకృష్ణయ్య,పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు వెల్లల చెర్వు సురేష్, చెరుకూరి శంకర్ లగడపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి నాగమల్లేశ్వర రావు,మాజీ పార్టీ అధ్యక్షులు మక్కెన శ్రీను, మండల మైనారిటీ నాయకులు షేక్ బాబు, బీసీ నాయకులు అనుముల వెంకటరావు, యంపరాల బ్రహ్మం బూత్ కన్వీనర్లు గంగూరి ఆనంద్,చావాల వినయ్ మరియు యస్. సి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో సత్తా చాటిన విద్యార్థిని



మాచర్ల, మేజర్‌న్యూస్:రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పట్టణంలోని హనుమాన్ వ్యాయామశాల విద్యార్థిని మాచర్ల కు చెందిన కందుకూరి హైమావతి తన సత్తా చాటింది. ఈ నెల 17,18,19 తేదీలలో శ్రీకా కుళం జిల్లాలోని నరసన్నపేటలో 10 వ మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరి గాయి. ఈ పోటీలలో మహిళా విభాగం 55 కేజీల పోటీలలో ద్వితీయ స్థాయిలో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆదివారం హనుమాన్ వ్యాయామశాల లో జిమ్ కోచ్లు ఆది విష్ణు యాదవ్, గౌస్ మొహిద్దిన్ జిమ్ సీనియర్ సభ్యులు గోగుల అంజిరెడ్డి, గాదె శ్రీని వాస రావు, జానీ, పులుసు రఘునాథరెడ్డి , పోకల వెంక టేశ్వర్లు తదితరులు శాలువాలతో సన్మానించి అభినం దించారు. ఈ సందర్భంగా విజేత హైమావతి మాట్లాడు తూ తనకు ప్రోత్సాహం ఇచ్చిన తల్లిదండ్రులకు, కోచ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం సత్తెనపల్లి నియోజకవర్గం నాయకులు అన్నారు. ఆది వారం సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఉన్న డా బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేశారు. నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బొక్కా సంగీత రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రతి సామాన్యుడు రాజ్యాంగంలో అంబేద్కర్ రాసిన ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని భారతీయులు అందరూ పవిత్ర గ్రంథం గా భావించాలని తెలియజే శారు. అనంతరం రైల్వేస్టేషన్ రోడ్, తారక రామ సాగర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, నకరికల్లు, రాజుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు, కనుమూరి దానియేలు, శనగపూల



వెంకయ్య, అధికార ప్రతినిధి చిలక చంటి , పల్నాడు జిల్లా రైతు కార్యదర్శి కొదముల కోటేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు, కూచిపూడి జీవ ఆచ్యుత రాజ్, చిలుకా నరేష్, తాళ్లూరి ప్రేమ్ కుమార్, నల్లూరి కిరణ్, సిద్దెల సందీప్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....

1949 జనవరి 26వ తారీఖున అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన సందర్భంగా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ ఆధ్వక్షతన కార్యక్రమం నిర్వహ%శీ% చారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, నాయకులు షేక్ చంద్ బాషా, జిల్లా కార్యదర్శి తుమ్మలగుంట రామకృష్ణ, ముప్పాళ్ల మండల కార్యదర్శి కోటా ఆనంద్, సత్తెనపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు గుజ్జర్లపూడి కన్నా, జిల్లా దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి నందిగం చిట్టిబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలి, జెట్టి శేఖర్, మంగలపూరి శంకర్రావు, ప్రముఖ న్యాయవాది కే. దేవానంద్ , మర్రిపూడి శ్యామ్ కుమార్, పట్టేట సురేష్, కంభంపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు అమలు చేయాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేయాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, అంబేద్కర్ ప్రజా సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు దావులూరి కోటేశ్వరరావు లు డిమాండ్ చేశారు. ఆదివారం భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి 8 వ వార్డు లో అంబే ద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లా డారు. బహుజనులు రాయితీలు కావాలో రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆస న్నమైందన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో



దళిత సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి అమర్నాధ్, పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, నాయకులు కొరబండి ఆంథోని, గుజ్జర్లపూడి సుందర్రావు, తాళ్లూరి అమర్నాథ్, మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, కొరబండి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత ఉద్యమ నాయకులు ప్రగడా కోటయ్య వర్థంతి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్:.మండల పరిధిలోని లగడ పాడు, గారపాడు గ్రామాల్లో ఆదివారం చేనేత సంఘం ఆధ్వర్యంలో చేనేత సంఘం ఉద్యమకారుడు ప్రగడ కోట య్య 28వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మం పల్నాడు జిల్లా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం మాట్లాడుతూ కోటయ్య చేనేత రంగ అభివృద్ధి,చేనేత కార్మికుల సంక్షేమమే తన ఊపిరి గా తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయులనీ అన్నారు. కోటయ్యచేనేత సహకార సంఘాల ఏర్పాటు లోనూ ఆయ న సేవలు నిరుపమానం అని రాజకీయ రంగానికి చేనేత రంగాలకు అంకిత మైన కోటయ్య చేనేత పరిశ్రమ పరి రక్షణకు అనేక ఉద్యమాలు నిర్వహించారని రాజ్యసభ సభ్యులుగా శాసన సభ్యులు గా చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి చివరి క్షణం వరకూ కృషి చేసిన కోటయ్య 1995 నవంబర్ 26 తేదీన తుది శ్వాస విడిచారు. ఆయన మరణం చేనేత పరిశ్రమ చేనేత కార్మికులు పెద్ద దిక్కుని కోల్పోయి నట్లయింది. చేనేతరం గానికి



చెందినప్రతీ ఒక్కరూ కోటయ్యగారిని ఆదర్శంగా తీసుకోవా లి అన్నారు. నియోజవర్గ చేనేత ఐక్య వేదిక అధ్యక్షు లు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేనేత సంఘా నికి చేసిన సేవలు మరోలేమని చట్టసభలలో కూడా చేనేత కార్మికుల సంఘం కోసం వారి హక్కులు పరిరక్షణ కోసం కృషి చేసిన మేధావి ప్రకటకోటయ్యని అన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు అనుముల వెంకటరావు, సాంబశి వరావు మల్లేశ్వరరావు, వెంకటయ్య తదితరులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## నేషనల్ ఫుట్బాల్ టీమ్ కి ఎంపికైన మహేశ్వరికి ఘన సత్కారం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: అండర్ -14 ఉమెన్స్ ఫుట్బాల్ నేషనల్ టీమ్ కి ఎంపికైన మహేశ్వరికి ఘనంగా సత్కారం చేశారు. స్థానిక శివసాయి ఫుట్బాల్ క్లబ్ లో ట్రైనింగ్ తీసుకుంటూ ఎన్నో లోకల్, జిల్లాస్థాయి ఫుట్బాల్ ఆటలో ఎన్నో పథకాలు అందుకున్న మహేశ్వరి నేషనల్ అండర్- 14 కి సెలెక్ట్ అయ్యి నేషనల్ ఆడబోతుంది. కోచ్ సురేష్ మాట్లాడుతూ... సత్తెనపల్లికి ఇది ఒక శుభ పరిణా మం అని, ఆర్థికంగా మల్లేశ్వరి చాలా వెనుకబడి ఉందని అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో ఫుట్బాల్లో రాణిస్తుందని తెలియజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో మన సత్తెనపల్లి నుంచి నేషనల్ ప్రాతినిధ్యం వహించటం అంతా సులువైన విషయం కాదని, ఎంతో ప్రతిభవంతమైన కోచ్ సురేష్ ఆధ్వర్యంలో ఎంతో మంది చిన్నారులు ఫుట్బాల్ నైపుణ్యం పొందుతున్నారని మహేశ్వరికి అవసరమైతే దాతలు సహకారంతో నిధులు సమకూరుస్తామని హామీ



ఇచ్చారు. మద్ధినేని సుబ్బయ్య మాట్లాడుతూ.. ఫుట్బాల్ అంతర్జాతీయంగా ఎంతో ప్రాధా న్యం ఉన్న క్రీడని, ఇప్పుడిప్పుడే మన దేశంలో ఫుట్బాల్ కి ప్రాముఖ్యత పెరుగుతుం దని, మన సత్తెనపల్లి నుంచి సెలెక్ట్ అయిన మహేశ్వరి కి అభినందనలు తెలియజేశారు.అనంతరం కొత్త రామ కృష్ణ, ఆయన మిత్రమండలి ఆధ్వర్యంలో మహేశ్వరిని దృశ్యాలు వాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అంద జేశారు. కార్యక్రమంలో గంప శ్రీనివాసరావు, మచ్చ తిరు పతిరావు, అంకమ్మరావు, క్రాంతి కిరణ్, నవనీత్, ఆకు తోట వినోద్, దాదావలి, విజయ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు సద్ది వితరణ



వినుకొండ, మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి మాలదారులకు సద్ది వితరణ చెయ్యటం సంతోషకరమని వినుకొండ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మక్కన మల్లికార్జున రావు అన్నారు.వినుకొండ మార్కాపురం రోడ్డులో అయ్యప్ప స్వామి దేవస్థానంలో వివిధ మాలలు ధరించిన స్వాములకు మక్కెన సద్ది ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ఆయన కుటుంబ సమేతంగా హాజరై తొలుత స్వామివారికి ప్రత్యేక పూజ చేశారు. అనంతరం సద్దివితన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు గాను. ప్రతి ఏటా స్వామి మాలధారులు ధరించిన స్వాములకు సద్ది వితరణ కార్యక్రమం చేపడుతున్న కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు నమస్కారాలు తెలిపారు. తన మనవరాలు శ్రీ ప్రవీర పుట్టిన రోజు ను పురస్కరించుకుని స్వామి మాలదారులకు సద్ది విత్తనం చేసే అవకాశం కలగడం సంతోషకరమన్నారు. సద్ది వితరణ ఏర్పాటు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గుడివాడ గురునాథం ప్రత్యేకంగా ధన్యవాదాలు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో భారత రాజ్యాగం ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని , దేశాన్ని ఒక తాటి పై నడిపించే రాజ్యాగం మన మనకు ఉండటం గర్వకారణం అన్నారు. దీనికి ప్రతిగా రానున్న ఎన్నికల్లో వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నాడు అండగా నిలిచారు - నేడు ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

సభలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భిన్న కులాలు, మతాలు, విభిన్న జాతుల సమూహమైన భారతదేశాన్ని ఒక్క తాటిపై నడిపిస్తున్న ప్రపంచంలోనే అతి గొప్పదైన మన రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న అమృత ఘడియల్లో ఈ శంకుస్థాపన జరగడం శుభపరిణామని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ రచన చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ తదితర మహానుభావులకు ఘనమైన నివాళి అర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం అంటే రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేని రీతిలో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకంగా ఇస్లామిక్ కౌన్సిల్ హాల్, లైబ్రరీతో పాటు వసతి గదుల నిర్మాణానికి గుంటూరు వేదిక కావడం మరో ప్రత్యేకమైన అంశంగా ఆయన ప్రస్తావించారు.రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంగా పేదరికంలో మగ్గుతున్న ముస్లిం మైనారిటీల జీవితాల్లో ప్రగతి కాంతులు విరబూయించేందుకు, గౌరవప్రదమైన ఉద్యోగాల్లో వారిని స్థిరపరిచేందుకు, దేశంలోనే మరెక్కడా లేని విధంగా 4 శాతం రిజర్వేషన్లతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఒకడుగు ముందుకు వేసిన సంగతి అందరికి తెలిసిందేనని లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. తద్వారా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రధాన అవరోధంగా ఉన్న అవిద్యను రూపుమాపడంలో ఆయన సఫలీకృతులైనట్లు చెప్పారు. ఇక వైయస్ జగన్ అయితే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచే ముస్లిం పక్షపాతిగా అనేక పథకాలతో అన్ని రంగాలలో వారిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాజన్న ఆశయాల సాధనకై జగనన్న అడుగు జాడల్లో నడుస్తున్న తామంతా కూడా ఒకటే మాట ఒకటే బాటగా ముస్లిం సమాజపు సంక్షేమానికి చిత్తశుద్ధితో కట్టుబడి కృషి చేస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. మీ సహకారంతో ఎదిగిన మేము.. మీ కుటుంబ సభ్యుల్లా ఒదిగి.. మరింత మేలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్ గెలుపు కోసం యావత్ ముస్లిం సమాజం అల్లాను ప్రార్థిస్తూ దువా చేయాలని కోరారు.ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాల మెరుగుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. వారి జీవితాలు బాగుపడాలన్న తన కలను సీఎం జగన్ సాకారం చేశారన్నారు. ఎమ్మెల్యేగా తన నాలుగున్నరేళ్ళ కాలంలో చేపట్టిన అనేక మంచి కార్యక్రమాల్లో ఇది చాలా ప్రత్యేకమైనదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ప్రభుత్వ ఖాజీ ఉస్మాన్ సిద్ధికి, టూటౌన్ ఉలమ కమిటీ సభ్యులు అబ్బాస్, బషీర్, మన్సూర్, అబ్దుల్ ర్రహమాన్, ఇర్షాద్, ఇష్షాక్, సల్మాన్, సలాం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ జిలాని, షరీఫ్, కార్పొరేటర్లు రోషన్, మార్కెట్ బాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, అచ్చాల వెంకటరెడ్డి, టిఎల్వీ వీరాంజనేయులు, షాదిఖానా సభ్యులు ఫరియాజ్, షఫీ, నజీర్, గౌస్, బాబు, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ వై షేక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ప్రతిభకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన సిహెచ్ విఎన్ చారి (ఉపాధ్యాయుడు) మరియు (ఆస్ట్రాలజిస్ట్) మద్దిశెట్టి వెంకటేశ్వరరావు (టీచర్) కోటి శశి మ్యూజిక్ (టీచర్) ఇరప సూరమ్మ (ఉపాధ్యాయురాలు) బెహరా ప్రవీణ్ కుమార్ (అడ్మినిస్ట్రేటర్) కట్ట హరి ప్రసాద్ రావు (ఆస్ట్రాలజిస్ట్ తక్కెలపాడు) సి హెచ్ ఆర్ చక్రధర్ (ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్) బి ఎన్ కృష్ణవేణి (టీచర్) తదితరులు గౌరవ డాక్టరేట్ అవార్డులు పొందటం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమని ఆహుతుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు, కృషి పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరు విజయ శేఖరాలను చేరుతారని ప్రతిభ గల వ్యక్తుల వల్ల వారి కుటుంబ సభ్యులే కాకుండా సమాజం కూడా గర్వపడుతుందన్నారు, ప్రముఖ బాలీవుడ్ చిత్ర దర్శకుడు మనోజ్ కుమార్ భాటియా మాట్లాడుతూ దేశీయ విదేశాల్లో తెలుగువారికి సుపరిచితుడు అయినా డాక్టర్ గనగళ్ళ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు, ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రభుత్వం కన్నా సామాజిక సంస్థలే ముందున్నాయని అభిప్రాయపడ్డారు, అంతర్జాతీయ మెజీషియన్ సి పి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రముఖ వ్యక్తులను గుర్తించి డాక్టరేట్ అవార్డులతో ఎంబిఆర్ యూనివర్సిటీ సత్కరిస్తుందన్నారు, ఈ యూనివర్సిటీకి ఇరు తెలుగు రాష్ట్రాలకు వారధిగా డాక్టర్ విజయకుమార్ బాధ్యత వహిస్తున్నారని అభినందించారు, ఈ సమావేశానికి ముందుగా వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు కళాకారులు తమ ప్రదర్శనలతో ఆడిటోరియంలో హోరెత్తించారు, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు గౌరవ డాక్టరేట్ అవార్డులను అందుకున్నారు, ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ హాఫీజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రాలు జాగ్రత్తగా కాపాడుకోవాలి : అంబటి మురళీకృష్ణ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మట్టి వాసన ఉట్టి పడే పల్లెలే దేశానికి వెన్నెముకలని, పల్లెలు, గ్రామాల సమగ్రాభివృద్ధికి అనుక్షణం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి ఎంతైనా అభినందనీయమని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళి కృష్ణ అన్నారు. ఆదివారం చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామంలో బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా నేత్ర జ్యోతి ఉచిత పరీక్ష శిబిరాన్ని అంబటి మురళీకృష్ణ స్థానిక పెద్దలతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆస్తి పాస్తుల కంటే ఆరోగ్యం మిన్న అనే భావన అందరిలో పెరగాలని, తద్వారా ప్రతి ఒక్కరూ నాణ్యమైన- ఆరోగ్య వంతమైన జీవితాన్ని అనుభవించ గలుగుతారని ఆకాంక్షించారు. ముందస్తు వైద్య పరీక్షలు, కొద్దిపాటి జాగ్రత్తలతోనే నేత్ర సమస్యలను సునాయాసంగా అధిగమించ గలుగుతామని, కానీ ఈ విషయంలో చొరవ లోపించడంతో అధిక శాతం మంది పరీక్షలకు దూరంగానే ఉంటున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. పల్లె ప్రజలకు నేత్ర సమస్యల పరిష్కారానికి మరియు వెలుగులు విరజిమ్మే భవిష్యత్తును అందించడానికిగ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధతో బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సుద్దపల్లి గ్రామంలో ప్రఖ్యాత రంగస్థల సినీ నటులు "ఈలపాట" పద్మశ్రీ కళ్యాణంరఘురామయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ క్రైస్తవ సోదరీ సోదరీమణులను బజరంగ్ నేత్ర జ్యోతి కంటి పరీక్షలకు ఆహ్వానించారు. గతరెండు రోజులుగా బజరంగ్ సేవా విభాగ బృందం సుద్దపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి నేత్ర జ్యోతి వైద్య పరీక్షా శిబిరం కరపత్రాలను అందజేశారు.

# టిడిపితోనే మైనార్టీలకు భరోసా : మొహమ్మద్ నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సు సమావేశం లో జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ గారు టీడీపీ మైనారిటీ నాయకులు నజీర్ గారు, రఫీ ,మరియు జిల్లా నాయకులుతో కలిసి పాల్గొన్న టీడీపీ జాతీయ అధికార ప్రతినిది, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మైనార్టీ సోదరులందరూ వారి ఎదుర్కొన్న సమస్యల గురించి తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో వాటి పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో జిల్లాల వారీగా ముస్లిం సోదరులతో సమావేశాలు నిర్వహించి వారి నుండి అభిప్రాయాలు తీసుకోబోతున్నామని రేపు తెలుగుదేశం పార్టీ వచ్చాక మైనారిటీలకు కావాల్సిన అంశాలను అన్నిటినీ పరిష్కరిస్తామని, ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మైనార్టీలను పూర్తిగా విస్మరించి వారికి అందాల్సిన పథకాలను ఆపివేసి వారిని మోసం చేసిందని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందించాల్సిన రుణాలను కూడా ఆపేసిందని ఆడబిడ్డ పెళ్లి కోసం ఇచ్చే దుల్హన్ పథకాన్ని సైతం జగన్ రెడ్డి కక్షపూరితంగా ఆపేసి ఇప్పుడు కొత్తగా ఆంక్షలుతో అమలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలను హక్కును చేర్చుకుందని నారా చంద్రబాబు నాయుడు గారు ఆడబిడ్డల పెళ్లి కోసం దుల్హన్ పథకం కింద 50వేల రూపాయలు అందించేవారని హజ్ హౌస్ నిర్మాణాలు , ఇమామ్ అ మౌజాన్ లకు వేతనాలు, రంజాన్ తోఫా, రుణాలు అందించి వారి అభ్యున్నతికి తోడుపడ్డారని టిడిపి మైనార్టీ నాయకులందరూ ప్రతి జిల్లా ప్రతి నియోజకవర్గం ప్రతి గ్రామము తిరుగుతూ మైనార్టీలలో చైతన్యం తెస్తామని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారిని చేసుకుంటామని తెలియజేశారు.

# అలరించిన భక్తి సినీ సంగీత విభావరి




**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మహతి స్వరసుధ ఆధ్వర్యంలో "గుంటూరు గాంధీ" కీ.శే. వట్టికూటి వెంకట సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో సినీ, భక్తి సంగీత విభావరి జరిగింది. గాయని గాయకులు పత్రీ నిర్మల, సి.హెచ్.రాజ్యలక్ష్మి, వై.హేమమాలిని, జి. సువర్ణవిద్య, కే. ప్రద్యుమ్న, జి.వీరయ్య, వీ. మధుబాబు, డీ.టీ. సాయిబాబా, ఎస్. సాంబశివరావు, కే.వేణుగోపాలరావు భక్తి సినీ గీతాలను మధురంగా ఆలపించి ఆహుతులను అలరించారు. వీరికి కీబోర్డ్ పై కే. రవిబాబు, తబలా పై ఎస్.వెంకట్, పాడ్స్‌పై బీ. ఆంజనేయులు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఏ.వీ.కే. సుజాత వ్యాఖ్యానంతో కే. మదన్ మోహన్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాలను గౌరవ అతిథులు కీ.శే. వట్టికూటి వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు నన్నపనేని శేషగిరిరావు, మహాప్రస్థాన సేవాసమితి సహాయ కార్యదర్శి వల్లూరి తాండవ కృష్ణ, ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.

# చేనేత ఉద్యమకారుడు ప్రగడ కోటయ్య

## ఆయన సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చేనేత పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావటం కోసం అహర్నిశలు పోరాడిన చేనేత ఉద్యమకారుడు ప్రగడ కోటయ్య అని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. ఆదివారం చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య 29వ వర్ధంతి సందర్భంగా రివర్స్ కాలనీలోని ఆయన సమాధి వద్ద ఎమ్మెల్యే రోశయ్య , వైసీపీ నాయకులు ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వ్యూవర్స్ కాలనీ లోని ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే రోశయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పగడ వీరభద్ర బాలాజీ, కొల్లేరు శ్రీనివాసరావు, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు ఎంఎ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు,, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్లా, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారని బంధువులు, భార్య నాగరాణి బోరును విలపించారు. దీంతో మృతుని బంధువులు అనన్య హాస్పటల్ ముందు ఆందోళనకు దిగారు. 3 గంటలు గడిచినా చికిత్స అందించలేదని మృతుడి భార్య నాగరాణి బోరున విలపించింది. ప్రసాద్ మృతి చెందడంతో బంధువులు ఆక్రోషంతో ఫర్నిచర్ ను ద్వంసం చేశారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జరిగిన సంఘటనపై మృతుని కుమార్తె గాయత్రి పట్టణ సిఐ ప్రభాకర్ రావుకు ఫిర్యాదు చేశారు. మృతుడు ప్రసాద్ 20రోజుల క్రితం శివమాల వేసుకున్నట్లు బంధువులు పేర్కొన్నారు. గ్రామంలో చిల్లర కొట్టు నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని ప్రసాద్ బంధువులు తెలిపారు.

# యథేచ్ఛగా మైనింగ్ దోపిడీ చేస్తున్న పిన్నెల్లి బ్రదర్స్

## పిన్నెల్లి బ్రదర్స్ కొమ్ముకాస్తున్న అధికారులు- దోపిడిదారుల కాపలా కాస్తున్న పోలీసులు

## గృహనిర్బంధాలతో వ్యక్తిగత స్వేచ్ఛ హరింపు

## ఓటమి భయంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసిపి

## పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు..



వినుకొండ మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం పేటసనిగండ్ల వద్ద కోట్లు విలువ చేసే ఖనిజాన్ని అక్రమంగా మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి బ్రదర్స్ యదేచ్ఛగా దోచుకుంటుంటే అరికట్టాల్సిన అధికార యంత్రాంగం దోపిడీదారులకు కాపలా కాస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. పట్నంలోని ఆయన నివాసంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ దేవాదాయ భూముల్లో ఉన్న ఖనిజ సంపద మైనింగ్ను అక్రమంగా వేల ట్రక్కులు నిత్యం తరలిస్తుంటే అరికట్టడం చేతగాని పోలీస్ అధికారులు గృహనిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ప్రజాధనాన్ని లూటీ చేస్తు యదేచ్ఛగా అక్రమ మైనింగ్ దోపిడీ జరుగుతుంటే అరికట్టాల్సిన సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అక్రమమైనింగ్ దోపిడీలో సీఎంకు వాటాలు అందుతున్నాయి కాబట్టే మౌనంగా ఉన్నాడని విమర్శించారు. అధికారులు పిన్నెల్లి బ్రదర్స్ తో కుమ్మక్కయ్యారని, పోలీసులు దొంగలకు కాపలాగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ సందర్శనకు వెళుతున్నామని పోలీసులు ఆదివారం ఉదయం తన ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి గృహనిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా హైదరాబాదులోని తన ఇంట్లో జరిగే పూజా కార్యక్రమానికి బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకొని గృహ నిర్బంధం చేసి తన వ్యక్తిగత స్వేచ్ఛను కూడా హరించారని దీనిపై పలనాడుజిల్లా పోలీస్ వారిపై చట్టపరంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని జీవి ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మీసాల మురళీ కృష్ణ యాదవ్, రాపర్ల జగ్గారావు, బత్తుల గోవిందరాజులు పాల్గొన్నారు.

# జీవీ ఆంజనేయులు చెప్పే బోగస్ మాటలే

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



నూజండ్ల మేజర్‌న్యూస్:మండలంలోని టిఅన్నవరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలసి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయో లేదో తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ఇప్పుడు గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గ్రామాల్లో జీవీ ఆంజనేయులు ఏర్పాటు చేసిన సభలకు జనాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చి పిలిపించుకుంటున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎద్దేవా చేశారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టిందన్నారు. జగనన్న అమ్మ ఒడి నుంచి ఆసరా వరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు నేరుగా అందుతున్నాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని ఎమ్మెల్యే బొల్లా ప్రశ్నించారు. ఒక్క గుండ్లకమ్మపైనే ఐదు లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని అప్పాపురం, కొండ్రప్రోలు, తిమ్మాపురం గ్రామాల్లో ఉన్న అగ్రహారం భూములకు రీసర్వే నిర్వహించి రైతులకు పూర్తి హక్కులు కల్పించడం జరిగిందని తెలిపారు. వినుకొండ పట్టణంలో 100 పడకల ఏరియా ఆసుపత్రిని నిర్మించడానికి స్థలం సేకరించడం జరిగిందని, త్వరలో టెండర్లు పిలవబోతున్నామన్నారు. అలాగే పట్టణంలో ఉన్న మంచినీటి సమస్య పూర్తిగా తొలగించామని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఘాట్ రోడ్డు నిర్మించామని, అలాగే శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లోనే వీటన్నింటినీ పూర్తిచేశామని, పది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు ఏమీ చేయకుండా పదవీ కాలాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఈకార్యక్రమంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ పై ముద్రించాలి

## ఎంఆర్పిఎస్ నాయకులు కాల్వ రవి



నరసరావుపేట, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా కాల్వరవి మాట్లాడుతూ అణగారిన వర్గాల అశ్యజ్యోతి భారతదేశానికి దిక్సూచి అయినటువంటి అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతదేశంలో ఉన్న ప్రతి అంబేద్కర్‌వాదికి, ప్రతి పౌరుడికి ఆంధ్ర ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షురాలు దొడ్డ ఇందిరా, బొమ్మ రాజశేఖర్, వేములయ్య, బొమ్మ విజయ్, భాష, సునీల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# బొప్పూడి హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవం



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని బొప్పుడి గ్రామంలో ఉన్న ఎస్ పి ఎస్ జి వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం భారత దేశ రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం బి.వెంకటేశ్వర్లు రాజ్యాంగప్రవేశిక, ప్రాధమిక విధులు గురించి విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం ద్వారా మన దేశం అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రినిటి లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని జిడ్డు కాలనీలో ఉన్న ట్రినిటి లూథరన్ చర్చి లో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. చర్చి పాస్టర్ రెవరెండ్ నల్లపు మరియదాసు కేక్‌కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. నిన్నువలె నీపొరుగువారిని ప్రేమించుము అనే ప్రధానమైన వాక్యం ప్రతి ఒక్కరు ఆచరించాలని ఆయన బోధించారు. ఇందు లో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి రానున్న క్రిస్మస్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు యం. రమేష్, జి లాజరు, సంఘస్థులు వున్నారు.

# 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'



వినుకొండ, మేజర్‌న్యూస్: "బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన ప్రజారంజక సంక్షేమ పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆదివారం 20వ వార్డులో ఇంటింటికి తిరిగి మినీమేనిఫెస్టో కరపత్రాలను పంచారు. ఈ కార్యక్ర మానికి యూనిట్ ఇన్చార్జి యువ నాయకుడు ఎస్.కె జానీ, క్లస్టర్ ఇంచార్జి కౌన్సిలర్ పత్తి పూర్ణ చంద్రరావులు హాజరై వారిరువురు స్థానికులతో మాట్లాడుతూ మరో నాలుగు నెలల్లో ఈ నియంతృత్వ పాలన నుండి విము క్తులమవుతామని అన్నారు. ప్రజల మెచ్చే నాయకుడు, ప్రజలు కోరుకునే ప్రభుత్వం త్వరలో రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పూరి చౌడమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టంబండ ఖాసిం, 20వ వార్డు పార్టీ అధ్యక్షులు ముప్పూరి రాములు, బూత్ కన్వీనర్ బొంకూరి కోటేశ్వరరావు, మహిళా నాయకులు తుమ్మ వెంకటకోటమ్మ, వడ్లమూడి లచ్చుమ్మ, శివకుమారి పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షులు ప్రమాణస్వీకారం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్టీయార్ కాలనీలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం పట్టణ, గ్రామీణ నూతన అద్యక్షులు ప్రమాణ శ్వీకార మహెూత్సవం జరిగింది. నియోజక వర్గ కన్వీనర్ తాడిపత్రి జయరామిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమలో పట్టణ అధ్యక్షులుగా పొత్తూరి బ్రహ్మనందం, గ్రామీణ అధ్యక్షులుగా గోరంట్ల పిచ్చయ్య ప్రమానశ్వీకారం చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. తొలుత జయరామిరెడ్డి వీరిచే పార్టీ క్రమశిక్షణకు, నియమ నిభందనకు కట్టుబడివుంటామని, ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోతామని. ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరాంకుసం శ్రీనివాసరావు, రాష్ట్ర కౌంనసెల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్, జిల్లా ఓబీసీ మోర్చ జనరల్ సెక్రెటరీ అధిమూలం గురుస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు వేగేస్న అంజిరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు పోట్రూ పూర్ణచంద్ర రావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంకాయలపాటి వంశీ, పార్టీ నాయకులు దండా వెంకట శ్రీనివాస కుమార్, అన్నపరెడ్డి వీరేంద్రబాబు, కనగండ్ల వెంకట కల్యాణి తదితరులున్నారు.

# అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హౌస్ అరెస్ట్. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం పేట సన్నిగండ్లలో క్వారి ఖనిజం అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించడానికి వెళ్లాలని నిర్ణయించుకున్న మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బ్రహ్మ రెడ్డి, ఈ ప్రోగ్రాంకు గురజాల నియోజకవర్గం టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెళతారని ముందస్తు సమాచారంతో ఆదివారం పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యరపతినేని శ్రీనివాసరావును హౌస్ అరెస్ట్ చేసిన పిడుగురాళ్ల పోలీసులు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో తన అక్రమ హౌస్ అరెస్టు ఖండించిన మాజీ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ వైసీపీ అధికార దాహానికి,ధనదాహానికి, పల్నాడులోని మైనింగ్ మొత్తాన్ని కొల్లగొట్టారన్నారు. మైనింగ్‌ని విదేశాలకు సరఫరా చేసి వేల కోట్లు అక్రమంగా సంపాదించారన్నారు.కారంపూడి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూముల్లో బాక్సైడ్ తవ్వకాలు జరిపి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వందలాది కోట్లు అక్రమంగా సంపాదించారన్నారు.మైనింగ్ తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని మాచర్ల తెలుగుదేశం బృందం పరిశీలించడానికి వెళ్తుంటే గురజాల నియోజకవర్గం నుండి నేను కూడా వెళతానని అనుమానంతో తనను కూడా అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయటం పోలీసులకు సబబు కాదన్నారు. పోలీసుల సంయమనం పాటించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన పార్టీలు 155 సీట్లు పైగా గెలిచి ప్రజాస్వామ్యాన్ని రక్షించి అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఏదో ఒక రోజు కారంపూడి బాక్సైడ్ తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించడానికి మాచర్ల టీడీపీ నాయకులు వెళ్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కార్తికదీపం.. సకల శుభకరం



రెంటచింతల మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ ఆలయాల్లో ఆదివారం కార్తికపౌర్ణమి సందడి నెలకొంది. ఆయా ఆలయాల్లో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు,కార్తిక దీపోత్సవాలు నిర్వహించడంతో కార్తికపౌర్ణమి శోభ వెల్లి విరిసింది. ఆలయాలకు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు చేసి పరమేశ్వరుని దర్శించుకున్నారు. రెంటచింతలలోని అలివేలు మంగ,పద్మావతి సమేత వెంకటేశ్వర ఆలయంలో సామూహిక శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అలాగే కన్యకా పరమేశ్వరి ఆలయం, శివ రామకృష్ణ సేవా మందిరం, శివాలయంలో కనుల పండువగా సామూహిక కార్తిక దీపోత్సవం జరిగింది. ఆలయ ఆవరణల్లో వివిధ ఆకృతుల్లో వెలుగులు విరజిమ్ముతూ నేత్రపర్వం చేశాయి. సాయంత్రం స్థానిక శివాలయంలో నిర్వహించిన జ్వాలా తోరణంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# పాడి రైతుల ముసుగులో సంగం డెయిరీని కైవసం చేసుకున్న నరేంద్ర

### ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆరోపణ



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్** : పాడి రైతుల ముసుగులో మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంగం డైరీ ని కైవసం తీసుకొని బోనస్ డబ్బుల కోసం వచ్చిన టీడీపీ చెందిన పాడి రైతులపై పచ్చ గూండాలచే ఈ విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన విష నీచ సంస్కృతి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దేనని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య ఆరోపించారు. ఆదివారం పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ పాడి రైతులు ధర్నా కేసు లో పరారై, బెయిల్ తీసుకొని.. వారం వారం స్టేషన్లో సంతకం పెట్టాల్సిన పరిస్థితి ధూళిపాళ్లది అన్నారు. పూర్తి విషయం ఆర్డర్ కాపీలో ఉందా? లేదా? ఈ విషయాన్ని కప్పిపుచ్చి ముఖ్యమంత్రి జగన్ మీద, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ల మీద, శాసనసభ్యుడునైన నామీద.. మేమే కేసులు పురమాయించామని దృష్ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకునే నీచ బుద్ది దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అని విమర్శించారు. అమూల్ సంస్థ పోటీని తట్టుకోలేక కావాలనే ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని పేర్కొన్నారు యాగి ఉన్నావు. కొట్టేసిన బోన్స్ డబ్బులు పాడి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఉన్నా వాస్తవాన్ని బహిర్గతం చేయాలని ప్రజలందరికీ నిజాలు చెప్పే దమ్ముందా నరేంద్రా అంటూ ఎమ్మెల్యే రోశయ్య సవాల్ విసిరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిసి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### - కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు, మేజర్ న్యూస్** : గుంటూరు నగరంలో ఈ నెల 28వ తేదీన ఎన్ జి ఓ కల్యాణ మండపం (మెడికల్ కాలేజీ ) ఎదురు ఉదయం 10.00 గం.లకు జరగనున్న బిసి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బిసి నేతలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారు. తొలుత బిసి నేతలతో కలిసి ఈ రాష్ట్రంలో బిసిల మీద జరుగుతున్న దాడులను వివరిస్తూ టీడీపీ ప్రచురించిన బుక్ లెట్ ను కోవెలమూడి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, చంద్రగిరి బాబు, తాళ్ల వెంకటేష్ యాదవ్,అప్పారావు, యర్రాకుల శ్రీను,రాళ్లబండి రామరాజు, పిన్నబోయిన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర



**తాడికొండ మేజర్ న్యూస్:** భారత దేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత మనందరిపై ఉందని వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. తాడికొండ నియోజకవర్గ ప్రధాన కార్యాల యంలో ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ 19 49 లో రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో పేద బడుగు బలహీన వర్గాలు మైనార్టీ వర్గాలు మహిళలకు ఎంతో న్యాయం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు ఒక ఆంధ్రప్రదేశ్లో కొనసాగుతున్నాయని కొనియాడారు. ఇన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏ ప్రభుత్వము కొనసాగించడం లేదని అన్నారు వాలంటరీల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. కరోనా సమయంలో సైతం వాలంటీర్లు స్పందించారని పవన్ కళ్యాణ్ ఏనాడు అయినా కరోనా సమయంలో స్పందించా రా అని నిలదీశారు చంద్రబాబు ఏజెంటు కోవర్టుగా ఆయన పల్లకి మోసే వ్యక్తిగా పవన్ కళ్యాణ్ పేరు ప్రఖ్యాతలు సంపాదించారని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ కు ఒక సిద్ధాంతం అంటూ ఏమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బివెంకటేశ్వర రెడ్డి కొప్పుల శేషగిరిరావు తాళ్లూరి వంశీకృష్ణ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, శృంగారపాటి సందీప్ శివారెడ్డి, రమణారెడ్డి పాకి వెంకటస్వామి, డీజే శ్రీను, చిమటా పూర్ణచంద్రరావు ఆరేపల్లి జోజిషేక్, అబ్బాస్, జగన్, బాజీ, ఆలోకం సురేష్, నిమ్మగడ్డ రాజేంద్ర ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు

# కాపుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న బిఆర్ఎస్ సర్కార్

### బిఆర్ఎస్ ఎపి చీఫ్ డాక్టర్ తోట



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దక్షిణాది రాష్ట్రల్లో అత్యధిక జనాభాగా ఉన్న తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు, కాపు కులస్థులు ఏకతాటి పైకి వచ్చి అన్నీ రంగాల్లో పురోభివృద్ధి సాధించాలని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కుతుబుల్లాపూర్ లో కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. వనసమారాధనకు జంట నాగరాల్లోని కాపు, కాపు అనుబంద కులాల వారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే కాపులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక పురోభివృది సాధించారన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి,వ్యాపార రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించారన్నారని కొనియాడారు. కాపుల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కాపులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కాపు కమ్యూనిటి భవన నిర్మాణానికి సీఎం కేసిఆర్ ప్రత్యేక చొరవ చూపి సౌత్ ఇండియా సెంటర్ ఫర్ కాపు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హైటెక్ సిటీ సమీపంలోని ఖానామెట్ లో 700 కోట్ల విలువైన 7ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించారని గుర్తు చేశారు . న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా క్యాబినెట్ మంత్రి మండలి ఆమోదంతో ప్రత్యేక జిఓ ద్వారా కాపుల కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించి కేసిఆర్ కాపుల పట్ల తనకు న్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు . లోయర్ ట్యాంక్ బండ్లో నిర్మిత మౌతున్న కాపు భవనానికి బిఆర్ఎస్ సర్కార్ 10కోట్ల రూపాయలు కేటాయించి తన వంతు సహకారం అందించిందన్నారు. బిహెచ్ఈఎల్ సమీపంలో కాపు సంక్షేమ భవన్ కు మరో రెండు వేల గజాల స్థలాన్ని కేటాయించారన్నారు. అన్ని సామాజిక వర్గాలతో పాటుగా మున్ను రు కాపులకు సంక్షేమ భవన్ ఏర్పాటుకు కోకాపేట సమీపంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించిన ఘనత సీఎం కేసీ ఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణాను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కేసీఆర్ లాంటి దార్శనీకుడికి కాపులతో పాటుగా అన్నివర్గాల వారు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. మున్నూరు కాపులకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ వారికి 10 సీట్లు కేటా యించగా కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు నామమాత్రంగా కేవలం నాలుగు స్థానాలే కేటాయించి చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించనున్నారన్నారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేసిఆర్ చేపట్టిన పలు అభివృద్ధి పనులు స్థానిక ప్రజలకు వివరిస్తూ తోట చేపట్టిన ఎన్నికల ప్రచా రానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కుతుభల్లాపూర్ శాసన సభ్యులు వివేకానంద్ గౌడ్, మండలి విప్, ఎమ్మెల్సి సంభీపూర్ రాజు, కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, వాసు, కాపు సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాకాని శివాలయానికి పోటెత్తిన భక్తులు



**పెదకాకాని మేజర్ న్యూస్** : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో అత్యంత పుణ్యపర్వదినమ్మైన కార్తీకపౌర్ణమి భక్తులతో కిటకిటలాడినది. వేకువజామునే భక్తులు యజ్ఞాల బావి వద్ద కార్తీకమాస స్నానము అచరించి భక్తి ప్రపత్తులతో దేవాలయము ప్రదక్షిణలు చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని విశేష పూజ అభిషేకములు చేసినారు. భక్తులు శ్రీ స్వామి వారికి ప్రభలతో వచ్చి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యము కలుగకుండ దేవాలయ అధికారులు, పాలకమండలి ఛైర్మన్ మరియు సభ్యులు ఏర్పాటు పర్యవేక్షించినారు. ప్రత్యేక క్యూలైనుల ద్వారా భక్తులకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దర్శనము తర్వితగతిన జరిగినది. పెదకాకాని స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్‌బాబు భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యము కలుగకుండ ట్రాఫిక్స్ నియంత్రణ, దేవాలయ ప్రాంగణములో వారి సిబ్బంది సేవలను వినియోగించినారు. ఆరోగ్యశాఖ వారు దేవాలయ ప్రాంగణములో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినారు. దేవాలయమునకు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద భవనము నందు అన్నప్రసాద వితరణ జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు. భక్తుల రద్దీ దృష్ట్యా అన్నప్రసాద వితరణ పెంపుదల చేసినట్లు సహాయకమీషనరు తెలిపారు. దేవస్థాన ప్రాంగణము నందు కోటి శివాలింగాకార దీపోత్సవమును ఆలయ ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ ప్రసాదు, వేదపండితులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరము కార్యక్రమములో స్థానిక శాసనసభ్యులు కిలారి వేంకట రోశయ్య దంపతులు దీపాలు వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. దేవాలయ ధ్వజస్తంభము వద్ద దేవాలయ అర్చకస్వాములచే జ్వాలా తోరణమును వెలిగించి శ్రీ స్వామి వారిని దేవాలయము చుట్టూ ప్రదక్షిణలు గావించినారు. శ్రీ స్వామి వారి సన్నిధి యందు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేసినారు. దేవాలయము అంతయు హార హార మహాదేవ అనే నినాదము మారు మ్రోగినది.శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవాలయము నందు కార్తీక పౌర్ణమి అత్యంత వైభవముగా జరిగినది.



# గుంటూరు గాంధీ చిరస్మరణీయులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు గాంధీగా పేరుగాంచిన వట్టికూటి వెంకటసుబ్బయ్య చిరస్మరణీయులని, గాంధీజీ ఆశయాలను ఆచరణలో అమలు చేసిన మహనీయుడని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. అవగాహన ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ ఉదయం వట్టికూటి వెంకటసుబ్బయ్య 22వ వర్ధంతి సందర్భంగా గుంటూరులోని లక్ష్మీపురం లో గల వట్టికూటి వెంకటసుబ్బయ్య కాశ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కీర్తిశేషులు వెంకట సుబ్బయ్య పని సంస్కృతిని పెంపొందించడానికి పారిశుద్ధ్య సమస్యను ఆయుధంగా ఉపయోగించారని సేవా తత్పరతకు దాతృత్వానికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. నేటి యువత వట్టికూటి



వెంకటసుబ్బయ్యను ఆదర్శంగా తీసుకుని మహాత్మా గాంధీజీ ఆలోచనలతో పయనించాలని కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య ప్రసంగిస్తూ కీర్తిశేషులు వట్టికూటి వెంకటసుబ్బయ్య గుంటూరు నగరంలో శారదానికేతన్, ఏటి అగ్రహారం లో గల మున్సిపల్ హై స్కూల్, ఎన్టీఆర్ స్టేడియం, స్తంభాలగరువులోని మహాప్రస్థానం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. వారి ఆశయాలను, ఆలోచనాలతో, సామాజిక స్పృహ గలవారు అందరూ ముందుకు వచ్చి సమాజ మార్పుకు దోహదపడాలని కోరారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామరెడ్డి ప్రసంగిస్తూ వెంకటసుబ్బయ్య తన దిన చర్యలో భాగంగా పలుగు, పారా ఉపయోగించి పారిశుద్ధ్య పనులు స్వయంగా చేస్తూ ఆదర్శనీయులైనారని అన్నారు. నిరాడంబర జీవితం గడిపి గాంధీజీ ఆలోచనలను యువతకు అందించడంలో నిత్యం కృషి చేశారన్నారు. గుంటూరులో ఆర్య సమాజం స్థాపనలో, దాని అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణయ్య, సీనియర్ సిటిజన్స్ నేతలు దాసరి హనుమంతరావు, కె.బి. నంది కేశ్వరరావు, నన్నపనేని శేషగిరిరావు, గుళ్ళపల్లి ట్రస్ట్ చైర్మన్ గుళ్ళపల్లి సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

# ఉత్సాహంగా భరతమాత పూజ దినోత్సవ వేడుకల పోటీలు






**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కల్యాణమండపం వేదికగా సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న భరత మాత పూజా దినోత్సవ పోటీలు రెండవ ఆదివారం ఘనంగా జరిగాయి.జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల్లో దేశ భక్తిని, సంస్కృతి సంప్రదాయాలను పెంపొదించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. కార్యవర్గం పర్యవేక్షణలో పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు సబ్ జూనియర్స్ , జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో సంగీత వాయిద్యాలు వీణ, వయెలిన్, మృదంగం, తబలా వంటి అనేక సాంప్రదాయ వాయిద్య పోటీలను నిర్వహించారు. అనంతరం చిత్రలేఖనం పోటీలు జరిగాయి. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది . తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి.హెచ్.మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేసి విద్యార్థిని విద్యార్థుల వందేమాతరం ప్రార్ధన గీతంతో పోటీలను ప్రారంభించారు.సభా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు.

# ఘనంగా 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బడుగు బలహీన వర్గాల సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులుకంత్రీ ఎలమందరావు అన్నారు. ఆదివారం పెదకాకాని సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పెదకాకాని ఉద్యోగ సంఘ నాయకులు దళిత ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు 26 నవంబర్ 1949 అప్పటి తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారికి అందజేశారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చింది రాజ్యాంగ రచన కోసం ఏడుగురు సభ్యులను నియమించడం జరిగింది. ఇందులో ఆరుగురు సభ్యులు ఒకరు చనిపోగా ఐదుగురు సభ్యులు వారి వారి సొంత పనుల నిమిత్తం రాజ్యాంగ రచనకు దూరంగా ఉన్నారు. రాజ్యాంగ భారం అంతా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి పైనే ఆ భారం అంతా పడింది ఆయన అనారోగ్యంతో ఉన్నప్పటికీ పీడత ప్రజలు ఎదుర్కొంటున్న అస్పృశ్యతను రూపుమాపాలని భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ సమానంగా ఉండాలని ఆయన ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని ఆయన ఒక్కరే పూర్తిచేయడం జరిగింది. ఈరోజు ఆ మహానుభావుడు జ్ఞాపకం చేసుకుంటూ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు కష్టపడి ప్రపంచంలోనే అతిపెద్ద



రాజ్యాంగాన్ని రచించిన మేధావికి పూలమాలలు వేసి స్మరించుకొని కొనియాడటం మా అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండే నాగేశ్వరరావు, బండ్లమూడి మహిపాల్, బొందలపాటి పెద్ద రంగయ్య కొచ్చర్ల సుగంధరావు, బండి తామస్, బురదగుంట కాళిదాసు, కొండల్ చౌదరి, సైదా, కర్ర నాని పాల్గొన్నారు.

**శాఖా గ్రంథాలయం- పెదకాకానిలో భారత రాజ్యాంగ దినోత్సవం**

గ్రంధాలయాధికారి వేముల విజయ్ కుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకాకాని గ్రామపంచాయతీ సర్పంచ్ గోళ్ళ. స్వరూప రాణి హాజరయ్యారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పించడం జరిగినది. తదుపరి రాజ్యాంగ భారత రాజ్యాంగ పీఠిక చదివి విద్యార్థులు చే చదివించడం జరిగినది. సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాయుటకు 2సంవత్సరాల ,11నెలల, 18 రోజులు పట్టింది. అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో రాజ్యంగం రూపుదిద్దుకుంది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో రాజ్యాంగాన్ని ఆమోదించారు 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది మన రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్స్ 25 భాగాలు ఉన్నాయని విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం గురించి విపులంగా వివరించడం జరిగినది. రాజ్యాంగ ప్రవేశిక పీఠికను చెప్పిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హెల్పర్ ఉద్యోగి స్రవంతి, జ్యోతి పాల్గొన్నారు

**నంబూరు గ్రామంలో**

పెదకాకాని మండల పరిధిలోని నంబూరు గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ రాజ్యలక్ష్మి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ రోజును లా డేగా జరుపుకునే వారన్నారు అంబేద్కర్ రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతను పొందుపరచడం వలనే ఈరోజు బడుగు బలహీన వర్గాలకు ఉన్నత అవకాశాలు వచ్చాయన్నారు.

## ఘనంగా రంగిశెట్టి విజయదత్తు 17వ వర్ధంతి



**మంగళగిరి మేజర్ న్యూస్:** కాపుల అభివృద్ధికి రంగిశెట్టి విజయదత్తు ఎనలేని కృషి చేశారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రంగిశెట్టి విజయదత్తు వర్ధంతిని నియోజకవర్గ టీడీపీ కాపుదళం కన్వీనర్ రంగిశెట్టి నరేంద్ర(బాబి) ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న విజయదత్తు విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగిశెట్టి విజయదత్తు సేవలు భావితరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, గోవాడ దుర్గారావు, తిరుమలశెట్టి కొండలరావు, షేక్ రియాజ్, చిట్టెం అవినాష్, రంగిశెట్టి పెద్దబ్బాయి, గాదె లక్ష్మారెడ్డి, బత్తుల గణపతి నాయుడు, ముప్పైర సదాశివరావు, ఇండ్ల సత్యం, వీసా శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, షేక్ సుభాని, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు భోగి వినోద్, వల్లభనేని భార్గవ్, కాపుదళం యువ నాయకులు కొల్లూరి కళ్యాణ్, కొల్లూరు వంశీకృష్ణ, కట్ట దుర్గారావు, ఫణిదం మల్లేశ్వరం రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంధం మన రాజ్యాంగం




**తాడికొండ మేజర్ న్యూస్:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి.. చాటి చెప్పిన పవిత్ర గ్రంధం మన రాజ్యాంగంఈ గొప్ప రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 74ఏళ్లు పూర్తైన సందర్భంగా..దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రవాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి శిరస్సు వంచి వినమ్రంగా వందనాలు తెలియజేస్తున్నాం ఈ పవిత్ర గ్రంథం వల్లనే తుగ్లక్ తీసుకున్న రాజధాని మార్పు నిర్ణయం మాట తప్పుతూ మడిమ తిప్పుతూ వాయిదా వేసుకుంటున్నాడు 75 సంవత్సరాల క్రితం రూపొందించిన ఈ పవిత్ర గ్రంథం ద్వారా ప్రజాస్వామ్యం కాపాడబడుతుంది అనటానికి ఇది ఒక పెద్ద నిదర్శనం.

## భవానీ పీఠంలో ఘనంగా కార్తీక పూజోత్సవం



**తాడికొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం గురు పీఠం నందు ఆదివారం భవాని మండల దీక్షను పురస్కరించుకొని గురు పీఠం నందు మాల ధారణ పరులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది.ఇదే సందర్భంలో భవాని పీఠం గురు పీఠం ఆధ్వర్యంలో విశేష యాగ మహోత్సవం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భవానిపీఠ వ్యవస్థాపకులు శర్మ ధర్మపత్ని సుగుణ గార్లు, పీఠ కార్యదర్శి శర్వాణి బాలాజీ శర్మలు, కోశాధికారి సుభాషిని దినేష్ లు, భవాని పీఠ పోషకులు భవిరిశెట్టి వెంకటేశ్వర్లు,ధర్మపత్ని పద్మావతి,శ్రీమతి పద్మావతి,అరుణ, భవానిపీఠ సభ్యులు స్వామి,భాస్కర్,ఆదర్శ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఘనంగా జ్వాలాతోరణ మహోత్సవం తాడికొండ భవాని పీఠ ఆధ్వర్యంలో తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రం తాడికొండ శివారు బడే పురం కొండ దిగువన గల భవాని క్షేత్రం నందు కార్తీక పౌర్ణమినీ పురస్కరించుకొని ఆదివారం రాత్రి అమ్మవారి సన్నిధానం నందు విఘ్నేశ్వర పూజ,ఈశ్వరునకు ప్రదోషకాల విశేష అభిషేకార్చనలు,అమ్మవారికి విశేష పూజలు జరిగాయి.అనంతరం జ్వాలా తోరణం, ఉమామహేశ్వర స్వామి వారికి నిర్వర్తించబడింది.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం సంపూర్ణం:మక్కెన



వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం సంపూర్ణంగా ఆమోదం పొందుతున్న ఏకైక దేశం మన భారతదేశం అందుకు కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమేనని మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మక్కెన మల్లికార్జున రావు అన్నారు. రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం పురస్కరించుకొని వినుకొండ నరసరావుపేట రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మక్కిన. మల్లికార్జునరావు, తన బృందంతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం సంపూర్ణంగా ఆమోదం పొందుతున్న ఏకైక దేశం భారతదేశం ఒకటేనని అందుకు కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమైనాని ఉన్నారు. రాజ్యాంగం అమలు పరచడంలో నాటి రాజశేఖర్ రెడ్డి. ఆ తర్వాత నేడు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తిస్థాయి లో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయనసుంచించారు. ఈ కార్యక్రమ ంలో గంటా కాలేశా లాయర్ జెట్టి తిరుపతిరావు లాయర్ తులం శ్రీనివాసరావు లాయర్ ధర్మానాయక్ గుడివాడ గురునాథం ఎలిసెట్టి నరసింహారావు రెడ్డి వెంకటరత్నం మస్తాన్ నాయక్ జయరావు పేరి రెడ్డి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు

## డాన్స్ డైరెక్టర్ ల సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ కార్యాలయం ఆవరణలో వినుకొండ పల్నాడు ప్రకాశం జిల్లాల డాన్స్ డైరెక్టర్ ల సమావేశం నిర్వహించారు అందులో భాగంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నేలపట్ల హరిబాబు ఆర్టీసీ డైరెక్టర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రకాశం జిల్లాల కళాకారుల గుర్తింపు కార్డులు త్వరలో అందజేస్తామని ఇప్పటికే దాదాపుగా కార్యరూపం దాల్చాయని త్వరలో ఇస్తామని అలాగే ఇప్పటివరకు గుర్తింపు కార్డుల కొరకు పెట్టుకొని కళాకారులు ఉంటే అధ్యక్షులు వారిని సంప్రదించి ఆధార్ కార్డు జిరాక్స్ పాస్ ఫోటోలు మూడు రేషన్ కార్డు బ్లడ్ గ్రూప్ అధ్యక్షుల వారికి అందజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఏ సాల్మన్ రాజు డైరెక్టర్ పెదకంచెర్ల పి ఎల్ కుమార్ వినుకొండ కె నాగేశ్వరరావు వినుకొండ ఇశ్రాయేలు ఊడిజర్ల ఎం కోటేశ్వరరావు కారుమంచి డి దానియేలు కారుమంచి డి స్కైలాబ్ పార్వతీపురం బి వెంకట్రావు నాగులవరం పల్లె అంజయ్య ఒడ్డుపాలెం ఎన్ఎస్ కుమార్ ఎం కోటేశ్వరరావు కారుమంచి ఓట్ల ఆంజనేయులు కారుమంచి పి వాసు పిచికల పాలెం ఆర్ నరసింహ రావు ఎం విజయబాబు బొల్లాపల్లి జి నాగేశ్వరరావు వీరాయపాలెం అనంతవరం నేలపట్ల హరిబాబు పాల్గొన్నారు అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు.

# బీసీలను వంచించటానికి ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీలను వంచిం చడానికి సిఎం జగన్మోహన్ రెడ్డి కులగణన పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ధ్వజమె త్తారు. అసలు కులగణనలలో పాల్గొనే అధికారం వాలం టీర్లకు ఎవరిచ్చారు అని నిలదీశారు. జాతీయ బీసీ కమిషన్ అనుమతి తో విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ పర్యవేక్షణలో బాధ్యతగల ప్రభుత్వ సిబ్బంది కులగణన చేయాలి. తెలంగాణలో ఉండే ఆర్ కృష్ణయ్య రాష్ట్రంలో ఓ సంఘం నడుపుతూ దాని ముసుగులో మొత్తం బీసీల హక్కులను జగన్ కు తాకట్టు పెట్టారు . 2650 మంది బీసీల మీద అక్రమ కేసులు పెడితే మీరు ప్రశ్నించారా! బీసీలకు సంబంధించిన కొన్ని వందల ఎకరాల భూమిని వైసిపి వాళ్లు కబ్జా చేసినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా! బీసీలకు సంబంధించిన 75 వేల కోట్ల నిధులను దారి మల్లించినప్పుడు అప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా!దాదాపు 76 మందిని అతి కిరాతకంగా దారుణంగా హత్యలు చేసి మొన్ననే రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే 15 సంవత్సరాల బీసీ సోదరుని వాళ్ళ అక్క గారిని అవమానిస్తున్నారని ఇంట్లో చెప్పినందుకు నోట్లో పేపర్లు కుక్కి పెట్రోల్ పోసి తగలబెడితే కనీసం మీరు వచ్చి మీ ముఖ్యమంత్రి గారినీ ప్రశ్నించారా ! బొందిలి బీసీ కులానికి చెందిన రాంసింగ్ అనే ఒక ఆర్టీసీ డ్రైవర్ నెల్లూరు జిల్లా కావలి దగ్గర ఆ బస్సుకి హారన్ కొట్టారని చెప్పి బయటకు లాగి అతికిరాతంగా దారుణంగా అతని మీద దాడి చేస్తే కనీసం మీరు ప్రశ్నించారా! ఇవన్నీ చేయకుండా ఇవాళ్ళ మోసపూ రితంగా సామాజికంగా బస్సు యాత్రలంటూ చెప్పుతూ ప్రజలను మోసం చేసే కార్యక్రమాలకు ఈ ముఖ్యమంత్రి వెళ్తూ ఉంటే ఇవాళ మీరు వాళ్లకు భాజాలు వాయిస్తారా! పదవులకు మన బీసీలను తాకట్టు పెడతారా చెప్పండి! ఈ రాష్ట్రంలో అక్రమ కేసులు పెట్టీ తెలుగుదేశం పార్టీ నాయకులనే కాకుండా ఈ రాష్ట్రంలో ఎవరైతే ప్రశ్నిస్తున్నారో వారందరి పైన కూడా తప్పుడు కేసులు పెట్టి కొల్లు రవీంద్ర గారి పైన హత్య కేసు పెట్టి యనమల రామకృష్ణ గారి పైన ఒక అయ్యన్నపాత్రుడు పైన అచ్చం నాయుడు గారి పైన ఏసీబీ కేసు పెట్టారు చివరకు ఆడవారు అని కూడా చూడకుండా పంచుమర్తి అనురాధ గారి పైన కేసులు పెడితే కనీసం మీరు మీ ముఖ్యమంత్రి గారిని ప్రశ్నించారా చెప్పండి! గతంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయా! ఇవాళ మీరు మళ్ళీ రోడ్లెక్కి తాకట్టు పెట్టే కార్యక్రమాలు మళ్ళీ చేస్తే ఊరుకోం ఆర్ కృష్ణయ్య మేము ఒకటే చెబుతున్నాం ఈ రాష్ట్రంలో బీసీ సోదరులకి జరిగినటువంటి అన్యాయాల పైన ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోం మా మీద ఎన్ని కేసులు పెట్టినా భయపడం ప్రశ్నిస్తాం బీసీల పక్షాన నిలబడతాం అని మద్దిరాల గంగాధర్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నరసరావుపేట (మేజర్ న్యూస్) కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి బాటలో పయనిం చాలని జిల్లా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు, కేంద్రం నుండి వచ్చిన వికసిత్ సంకల్ప యాత్ర వాహనాన్ని ఆదివారం రిబ్బన్ కత్తిరించి లాంఛ నంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వాహనములో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్, అందులో ప్రసారమవు తున్న 7.5 నిమిషాల నిడివిగల లఘు చిత్రాలను ఆయన పరిశీలించారు,గ్రామాలలో ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత్ సంకల్ప యాత్రను చేపట్టిందని పేర్కొన్నారు, 2024 జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని 527 పంచాయతీలలో యాత్ర సాగుతుందని తెలిపారు, ఇందుకోసం జిల్లాకు నాలుగు వాహనాలు కేంద్రం నుంచి వచ్చాయన్నారు. ప్రతిరోజు నాలుగు రూట్ లలో వాహనాలు పర్యటించేలా ప్రణాళికలు రూపొందించామ న్నారు. జిల్లాస్థాయి, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేకంగా అధికారులతో కమిటీలు నియమిం చామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఏదేని కారణాలతో మిగిలిపోయి అర్హులైన వారికి పథకాలను వర్తింప చేయడమే ముఖ్య ఉద్దేశం అని జెసి చెప్పారు, ఔత్సాహిక పారిశ్రామి కవేత్తల కు ఆయా పథకాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామ న్నారు. మెరుగైన జీవన ప్రమాణాలతో ప్రజలంతా సాధికా రతవైపు అడుగులు వేసేలా కేంద్ర ప్రభుత్వం మార్గం సుగుమం చేస్తుందన్నారు. పక్కా గృహాల నిర్మాణం, ఇంటిం టికి కొలాయి కనెక్షన్ తో తాగనీరు వంటి 17 రకాల పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని జెసి వివరిం చారు, ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయ కం,జిల్లా ఉద్యానశాఖ అధికారి బెన్నీ ,జిల్లా పంచాయతీ అధికారి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి దేవాలయంలో లక్షద్వీపోత్సవ కార్యక్రమం



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్దకూరపాడు బస్టాండ్ వద్దగల స్వయంభుగా వెలసిన అంకమ్మ తల్లి దేవాలయంలో కార్తిక పౌర్ణాన్ని పుష్కరిం చుకొని ఆదివారం మహిళా భక్తులు లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజాము నుండే పెద్ద సంఖ్యలోమహిళలు అభ్యంగన స్నానాలు ఆచరించి సాంప్రదాయ బద్ధంగా దేవాలయ ప్రాంగణంలో దీపారాధనలు గావించారు. ఆలయ పూజారులు ఎను ముల రాములు, గంగాధర్లు అమ్మవారికి ప్రత్యేక అలం కరణ గావించి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మ వారికి టెంకాయలు కొట్టి పొంగళ్లను పొంగించి నైవేద్య ంగా సమర్పిం చారు. భక్తులు ఉపవాసాలు ఉండి పగల ంతా ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్తు వాళ్లు నిర్వహిం చిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొ న్నారు. ఆల యంలో రంగులతో మల్లి, కృష్ణ లు చిత్రీక రించిన లింగాకారం, ఓంకారం, స్వస్తిక్, చిత్రమాలి కలు చూపరులకు కనువిందు చేశాయి. సాయంత్రం వేళ మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో లక్షద్వీపా లతో వత్తులను వెలిగించి పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అనంతరం భజన మాస్టారు కాకర్ల పరమే శ్వర రావు ఆధ్వర్యంలో దుప్పటి లత, ఎనుముల సుధ, నల్లపనేని ఉష, చిరుమామిళ్ల రాణి ,చిన్న, తదితర ఆలయ భజన సమాజం చే నిర్వహించిన భజన గీతా లా పన శ్రోతలకు వీణుల విందు గావించింది.

## భారత రాజ్యాంగం దేశానికి వెన్నెముకలాంటిది



నరసరావుపేట (మేజర్‌న్యూస్) భారత రాజ్యాంగం దేశానికి వెన్నెముకవంట దని దళిత బహుజనుల హక్కుల పోరా ట సమితి అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవము సంధర్భం గా ఆదివారం డా?గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని గడియార స్థంభం వద్ద గల భారతరత్న డా?బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించేందుకు 2సంవత్సరాల 11నెలల 18రోజులు సమయం పట్టిందని భారత రాజ్యాంగం దేశానికి వెన్నెముకలాంటిదని అన్నారు.ప్రపం చంలో కెల్లా ఏ దేశం లో కూడా ఇంతటి రాజ్యాంగం లేదని ఇటువంటి రాజ్యాం గం లేని కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభ ంలో కొట్టుమిట్టాడుతున్నాయని దేశంలో ఉన్న ప్రజలందరికీ హక్కులను కల్పించా రని,18సంవ త్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి వారికి ఇష్టమొచ్చిన వ్యక్తికి ఓటువేసి గెలిపించుకునే హక్కు కల్పిం చారని మహిళల రక్షణ కొరకు,అంటరానితనాన్ని నిర్మూ లించేందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించిన గొప్ప మహనీయుడని కొనియా డారు,భారత రాజ్యాంగం దేశాని కి పవిత్ర గ్రంధమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమ్మా జిలాని,జనసేన నాయకులు షేక్ నాగూల్ మీరా,పచ్చిగోళ్ళ రవిచంద్,హరి,శ్రీనివాస రావు,వెంకట్రావు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నియామకాలలో అక్రమాలపై న్యాయం చేయాలి



వినుకొండ మేజర్ న్యూస్: పోలీస్ కానిస్టేబుల్ నియామకా లలో జరుగుతున్న అక్రమాలపై న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కుమార్ పిలుపుమేరకు వినుకొండ పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం ఆవరణలో నిరుద్యోగ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ నిరుద్యోగ సంఘం నాయకులు ప్రభాకర్, మాట్లాడుతూ పోలీస్ నీమాకంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడం లేదు. జిల్లా పోలీస్ కార్యాల యంలో పోలీస్ కానిస్టేబుల్ కు రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్ కూడా లేదు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ఇచ్చే ఏ నోటిఫికేషన్ లోనైనా క్యాటగిరి ప్రకారం ఎస్సీ ఎస్టీ, బీసీ మరియు మహిళ ప్రత్యేకంగా చూపించడం జరుగుతుంది కానీ పోలీస్ శాఖ వారు నోటిఫై పోస్టులో ఎస్సీ, ఎస్టీ బీసీ అండ్ ఉమెన్ వర్గానికి చెందిన పోస్టుల వివరాలు పేపర్ ప్రకటన ఇవ్వడం లేదు దీనివలన అన్ని వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ ఉమెన్ నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. అలానే పోలీస్ డిపార్ట్మెంట్లో రిజర్వేషన్ రోస్టర్ రిజిస్ట్రేషన్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో డి .నాగరాజు, కే. సిద్దయ్య, ఎస్కె అనీఫ్ డి జాన్ బాబు పి చంటిబాబు ఏ. ప్రభాకర్ ,ఎస్. లక్ష్మణరావు, పి. శ్యాంప్ర సాద్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు

## ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్: స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్టు చర్చి నందు శనివారం రాత్రి సెమి క్రిస్మస్ వేడుకలు ఘన ంగా జరిగాయి. సంఘ అధ్యక్షులు సురభి జోసఫ్ కుమార్ అధ్యక్షతన క్రిస్మస్ స్టార్ వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. పాస్టర్ పత్రా. ఫిలిప్ వాక్య పరిచర్య చేసారు. సంఘస్త్రీల సమాజము వారిచే సంఘ పాస్టరమ్మ రెవ: లిడియా ఫిలిప్ క్రిస్మస్ పాట లు ఆలపించి కార్యక్రమాన్ని నడిపించారు. కార్యక్ర మంలో సంఘ సెక్రటరీ బేతం. గాబ్రియేల్ మోజెస్ , సంఘ ట్రెజరర్ శ్యామ్ ప్రసాద్ , సంఘ వైస్ ప్రెసిడెం ట్ కాల్వ. సుందరరాజు, నంఘ జాయింట్ సెక్రటరీ , పందుల. న్యూటన్ ప్రసంగి మరియు సంఘ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మద్దాలిగిరి బహిరంగ విచారణకు మేము సిద్ధం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- రాజకీయ బిక్ష పెట్టిన తెదేపాను మోసం చేస్తావా?
- కోవెలమూడి రవీంద్ర

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అక్రమంగా ఓట్ల తొలగింపులో మద్దాలిగిరి హస్తం ఉందని నేను ఆధారాలతో సహా బయటపెట్టిన తమ మీద ఇవి ఫేక్ అంటూ పోలీసు కేసు పెట్టిన మద్దాలి గిరి, నువ్వు పెట్టిన కేసును నేను స్వాగతి స్తున్నానని, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) డిమాండ్ చేసారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు దొంగ "మద్దాలి గిరి" అని బాహ్య ప్రపంచానికి తెలిసిపోయింది. దీనితో షాక్ తిని 2 రోజులు కనపడకుండా, నిన్న అభద్రతా భావంతో ఇష్టాను సారం మాట్లాడుతున్న నువ్వు "ఫ్రెష్టేషన్‌లో ఏదో మాట్లాడు తున్నామని, మార్ఫింగ్ చేశామని చెబుతున్న నువ్వు "అటువంటి నీచ పనులు నువ్వు చేస్తావు". తెలుగు దేశం పార్టీలో గుర్తింపు కోసం ,టికెట్ కోసం నేను ప్రయత్నిస్తున్నానని చెబుతున్న నువ్వు తెలుసుకోవాల్సింది ఏమిటి అంటే "నువ్వు 2014లో తెలుగుదేశం పార్టీలోకి వచ్చావు" 2019లో ప్లేటు ఫిరాయించిన నువ్వు ఎక్కడ "3 దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాల కోసం పార్టీలోనే ఉన్న నేను ఎక్కడ నువ్వు నీ స్థాయి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరిస్తున్నాము. ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని నువ్వు పశ్చిమ నియోజకవర్గంలో చేసిన దందాలు వాస్తవం కాదా? వ్యాపారవేత్తల దగ్గర నుండి బిల్డింగ్ యజమానుల వరకు నువ్వు డబ్బుల కోసం వేధించిన విషయం వాస్తవం కాదా? నువ్వు నిజాయితీ పరుడివి అయ్యితే నేను బయటపెట్టిన స్క్రీన్ షాట్లు మార్ఫింగ్ అంటూ కేసు పెట్టిన నువ్వు "దమ్ముంటే కేసు రిజిస్టర్ చేయించు" "ఫోరెన్సిక్ పరీక్షకు పంపు" ఎప్పుడైనా ఎక్కడైనా నేను విచారణకు సిద్ధం. నేను బయటపెట్టింది అవాస్తవం అని తేలితే రాజకీయాల నుండి వైదొలుగు తాను. నువ్వు వైదొలుగుతావా ? గుంటూరులోని పలు డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ.. మద్దాలి గిరి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నువ్వు పార్టీ మారిన తరువాత నిన్ను నియోజకవర్గంలో వైసీపీ నాయకులు నిన్ను పార్టీ కార్యకర్త కంటే హీనంగా చూస్తున్నారని పశ్చిమ నియోజక వర్గంలో ప్రోటోకాల్ కోసమే వేదిక మీదకు నిన్ను పిలుస్తున్నారని, ఒక్క చిన్న రేషన్ కార్డు కూడా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నానని, వైసీపీలోకి వచ్చి తప్పు చేసానని చాలా మంది దగ్గర ఏడ్చిన విషయం వాస్తవం కాదా ? నీకు నియోజకవర్గంలో, పార్టీలో ఎటువంటి విలువలు ఇవ్వటం లేదన్న మనోవేదనలో ఉన్న నువ్వు ఎదుటివారి గురించి మాట్లాడటం గురువింద గింజ సామెతలాగా ఉందని విమర్శించారు. మీకు రాజకీయ బిక్ష ప్రసాదించిన తెలుగుదేశం పార్టీని, అహోరాత్రులు శ్రమపడి ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని, గెలిపించిన మమ్మల్ని మా కార్యకర్తల్ని మోసం చేసి కేవలం ధన దాహంతో పార్టీ మారిన మీరు రాజకీయ విలువల గురించి నీతి, నిజాయితీ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# భారతావనిని ఏకతాటిపై నడపడంలో కీలక భూమి పోషించిన రాజ్యాంగం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సుమారు 200 ఏళ్ళు బ్రిటిషర్ల పాలనలో దోపిడీకి గురై అస్తవ్యస్తమైన భారతావనిని స్వాతంత్ర అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో రాజ్యాంగం కీలక భూమిక పోషించిందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.శివ లక్ష్మీ జ్యోతి అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్రం లభించిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26 నాటి రాజ్యాంగ పరిషత్‌లో ఆమోదించి, 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలు చేసుకుంటున్నామని, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాల్లో భారత రాజ్యాంగం ప్రధాన స్థానంలో ఉంటుందన్నారు. రాజ్యాంగం వలనె సమాన హక్కులు ప్రతి ఒక్కరికి దక్కాయని అటువంటి రాజ్యాంగ రూపకల్పనలో కీలకంగా వ్యవహరించిన అంబేద్కర్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను చదివారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆయశాలను ముందుకు తీసుకెళ్లాలి



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఏఎస్పీ సుప్రజ అన్నారు. ఆదివారం పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుప్రజ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26ను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నవంబర్ 26న 1949 లో రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అనుభవిస్తూనే, బాధ్యతలను కూడా నెరవేర్చాల్సిన అవసరం ప్రతీ పౌరుని పైనా ఉందని గుర్తించాలని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర ముఖ్యమైనదని, అందులో భాగంగా పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని జిల్లా అధికారులను కోరారు. అనంతరం భారత రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాలసుబ్రమణ్యం, ఆర్‌ఐలు ధామస్ రెడ్డి, రాజారావు, రమేష్ కృష్ణన్, రాఘవయ్య, బ్రహ్మానందం, ఇతర ఆర్ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్‌లో ఘనంగా

# రాజ్యాంగ దినోత్సవం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం



నందు భారతదేశ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవో శ్రీ జే.మోహన్ రావు గారు అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా గారు హాజరయ్యారు. భారతరత్న శ్రీ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు అనంతరం భారత సంవిధానమును (ప్రతిజ్ఞ) జిల్లా పరిషత్ సిబ్బంది అందరూ చదివియున్నరు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీమతి బత్తుల అనురాధ గారు,పొన్నూరు జెడ్పీటీసీ శ్రీ రమేష్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ క్రిస్టినా గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, ఈ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఎంతో కష్టపడి రెండు సంవత్సరాల్లో భారత రాజ్యాంగాన్ని రచించారని, భారతదేశం ఇప్పుడు ఈ స్థాయిలో ఉంది అంటే భారత రాజ్యాంగం వలనే అని, భారత రాజ్యాంగం లోని పీటిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు, ప్రజలకు ప్రత్యేక హక్కు కల్పించబడ్డాయి అని, శాసనాలు చేసేటప్పుడు ఏ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని కూడా సూత్రాల్లో పొంది పరిచారని తెలియజేశారు, అందరికీ సమానంగా సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కల్పించడం ద్వారా ప్రజలకు సంక్షేమం పెంపొందించబడుతుంది అని కొనియాడారు. మన భారతదేశం విద్యా పరంగా ఆర్థికంగానూ మౌలిక పరిస్థితుల్లోనూ అన్ని రకాలుగా ముందుంటానికి మన అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఎంత దోహదపడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ఒక చైర్ పర్సన్ గా ఇక్కడ మీ ముందు ఉన్నాను అంటే దానికి కారణం మన భారత రాజ్యాంగం అని. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారా చదువుకొని ఇంత గొప్ప స్థానంలో వున్నాను అని, ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మహా కుంభాభిషేకాన్ని జయప్రదం చేయండి

**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:**



**ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

పొన్నూరు పట్టణంలో ఈనెల 27, 28 ,29 తేదీలలో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్న పొన్నూరు పట్టణంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన స్వయంభు దేవాలయమైన శ్రీ సాక్షి భావనారాయణ స్వామి ఆలయ మహా కుంభాభిషేకానికి పట్టణ, రూరల్ పరిసర ప్రాంతాల్లోనే భక్తులందరూ తరలి రావాలని పొన్నూరు ఎమ్మెల్యే చలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు.ఆదివారం పొన్నూరు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి దేవాలయంలో 12 ఏళ్లకు ఒకసారి కుంభాభిషేకం చేయటం ఆనవాయితీ వస్తుందన్నారు. కానీ మన పొన్నూరు పట్టణంలో గత పాలకులు పూర్తిగా విస్మరించి కుంభాభిషేకం ఎన్నడూ చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనలో ఈనెల 27, 28, 29 తేదీల్లో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్న ఈ కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నిర్వహించే అభిషేకాల్లో పుణ్య దంపతులు పాల్గొనాలని ఆయన కోరారు. మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకల్లో పాల్గొని పుణ్య దంపతులు, భక్తులు శ్రీ తోటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ఈ కుంభాభిషేకం వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొన్నూరు పట్టణం నడిబొడ్డులో ఉన్న ఐలాండ్ సెంటర్ ను భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేస్తూ ప్రభుత్వం అనుమతినిచ్చిందని ఎమ్మెల్యే రోశయ్య చెప్పారు. ఎంతోకాలంగా జై భీమ్ కమిటీ ఈ ప్రతిపాదనను పొన్నూరు పురపాల సంఘానికి ప్రతిపాదన చేసింది అని తెలిపారు. గత పాలకులు ఈ ప్రతిపాదనను విస్మరించి కాలయాపన చేస్తూ వచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న ప్రభుత్వంగా ఐలాండ్ సెంటర్‌ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ పేరుతో నామకరణం చేయటమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, స్టేట్ మొన్నటి కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల, మాజీ కౌన్సిలర్లు ఎం అనిల్ కుమారి, గేరా కుమారి, షేక్ షర్మిల, వైసీపీ నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, గోపిశెట్టి వాసు, మూర్తి రాజు, బొద్దులూరి రంగారావు, మల్లెల రాజు, కందుల వెంకట సుబ్బారావు, షేక్ సర్దార్, బలంగాని రమేష్, డి గోపి, నూర్ భాషా అల్లా బాషా,

## పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది:ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. అందుకు ఉదాహరణే తెప్పనికాసులమ్మ అని అభిప్రాయపడ్డారు ప్రత్తిపాటి చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ సభ్యురాలైన తెప్పని కాసులమ్మను సంచారజాతుల రాష్ట్ర మహిళ గౌరవ అధ్యక్షురాలిగా నియామించింది పార్టీ. ఈ సందర్భంగా తెప్పలి కాసులమ్మ మర్యాదపూర్వకంగా ప్రత్తిపాటి పుల్లారావుతో సమావేశమయ్యారు. ఈసమావేశంలో తెప్పలికాసులమ్మతో పాటు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, నియోజకవర్గ అధ్యక్షురాలు అమరా రమాదేవి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి ఉన్నారు. ఇకపై పార్టీ విజయం కోసం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని మహిళా నేతలకు ప్రత్తిపాటి సూచించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మరిన్ని పదవులు మహిళలను వరిస్తాయని భరోసా ఇచ్చారు. పదవులపై ఆశతో కాకుండా టీడీపీ విజయం కోసం శ్రమించే వారికే గుర్తింపు,గౌరవం ఉంటుందన్నారు. ఆదిశగాక్షేతస్థాయిశ్రేణులు, నాయకులు పనిచేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వైసిపి యువ నాయకులు విడదల గోపినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నరసరావుపేట సెంటర్లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ఇవి రమణబాబు ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణబాబు కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఆర్ ఐ వెంగయ్య, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఎలక్షన్ ఆపరేటర్ జ్యోతి, నాగుల్ మీరా, అమర్, బషీర్, మురళి, మణికంఠ తదితర కార్యాలయ సిబ్బంది ఉన్నారు

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

రెంటచింతల మేజర్ న్యూస్:మండల కేంద్రమైన రెంటచింతలలో ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సమీపంలోని ఆలయాలలో దీపాలు వెలిగించి ఆలయంలో హారతులు అర్పించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన సత్రశాల ఆలయములో కృష్ణా నదిలో నదిలో భక్తులు పవిత్ర స్నానం చేసి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పెద్ద శెట్టి పల్లా వెంకటేశ్వర్లు, నరసింహారావు, బాలు, బాలకృష్ణ, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మసీదుల, మైనార్టీల అభివృద్ధికి సిఎం కృషి : వైసిపి మైనార్టీనాయకులు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గంలో హర్' దిల్ మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కేసాథ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మసీదుల. "అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. హర్ దిల్ మే వైఎస్సార్ హమ్ నట్ జగన్కే సాథ్ కార్యక్రమం ద్వారా నియోజకవరులోని అభివృద్ధి చేయాల్సిన మసీద్దుల గుర్తింపు ప్రక్రియ. పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మొత్తం.. 43 మసీదులను వివిధ అభివృద్ధి పనుల కోసం పరిశీలిoచినట్లు చెప్పారు. వీటికి అవసరమైన ప్రహరీ గోడలు. ఫ్లోరింగ్, ఇతర మరమత్తు పనులను త్వరలో ప్రారంబించేలా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ధరియవలి మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎనలేని కృషి చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి రజిని ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు పట్టణ అధ్యక్ష పదవి, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ ,12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారంటే అందుకు కారణం వైసిపి ప్రభుత్వం విడుదల రజిని అని రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉండగా ఒక ఎమ్మెల్యే అయినా ఎమ్మెల్సీ అయిన మంత్రి అయినా ఉన్నారా అని విమర్శించారు. మైనార్టీ విభాగం జోనల్ ఇన్చార్జి ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల పరిశీలన కార్యక్రమం. పూర్తి కావచ్చిందని చెప్పారు. ఈ నెలాఖరు నాటికి వక్ఫ్ బోర్డు పరిధిలోని మసీదుల పరిశీలన కార్యక్రమం రాష్ట్ర వక్ఫ్. బోర్డు చైర్మన్ షేక్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో పూర్తి చేసి' డిసెంబర్ లో ప్రభుత్వానికి నివేదక పంపడం. జరుగుతుందన్నారు. ఆ తదుపరి వెంటనే మసీదులకు అవసరమైన మౌలిక వసతులు, మరమత్తులు పూర్తి చేయడం. జరుగుతుందన్నారు. ముస్లిం సంక్షేమానికి ఇంతగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ బక్షుమేస్త్రి, వైఎస్సార్ సీపీ మైనార్థి విభాగం పట్టణ, యడ్లపాడు. నాదెండ్ల మండలాల అధ్యక్షులు బేరింగ్ మౌలాలి సయ్యద్ ముజేపా,షేక్ జానీబాష 23వ వార్డు కౌన్సిలర్ షేక్ యూసుఫ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితమే ఒక పాఠం: మంత్రి అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : పార్టీలు, పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా రాజ్యాంగ వ్యవస్థలు దెబ్బతినకుండా సవ్యంగా నడుస్తున్నాయంటే అది రాజ్యాంగ రచనా విశిష్టత, అంబేద్కర్ పుణ్యమేనని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని వై ఎస్ ఆర్ సిపి నాయకులు లివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ దళిత సామాజికవర్గంలో జన్మించి, ఎన్నో కష్టాలనుభవించి, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి నిందేలా విద్యను అభ్యసించి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ జీవితమే ఒక పాఠం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, దళిత ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న బాలల హక్కుల చైర్మన్ పద్మావతి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: చిలకలూరిపేట మండలం రాజాపేట గురుకులం విద్యాలయంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ పద్మావతి సందర్శించి విద్యార్థులను సమస్యలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. కొద్ది రోజుల క్రితం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టిన నేపథ్యంలో రాష్ట్ర చైర్మన్ పరిశీలన చేయడం జరిగినది. విద్యార్థులు చైర్మన్‌కు పలు సమస్యలను తెలియచేయడం జరిగినది. ఆహారం, చదువు, పర్యవేక్షణ, వసతులు సక్రమంగా లేవని తెలిపారు. విద్యార్థుల ఆందోళన రోజు అదుపులోకి తీసుకున్న పిఈటి బండ్ల అశోకుని ఎందుకు కేసు పెట్టకుండా వదిలేశారని పోలీసు శాఖ వారిని ఫోన్ లో అడగటం జరిగినది. కార్యక్రమంలో చిలకలూరిపేట మండల తాసిల్దార్ సుజాత, ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు , ఐసిడిఎస్ నాదెండ్ల ప్రాజెక్టు సిడిపిఓ జి. శాంతకుమారి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు బొంతా భగత్ సింగ్, రూరల్ ఎస్సై బాలకృష్ణ, రాజాపేట గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రీస్తు ఉన్నాడు కాబట్టే క్రీస్తుపూర్వం క్రీస్తు శకం అంటున్నారు: షేక్ జాన్ సైదా

చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కావూరు గ్రామం అంబేడ్కర్ కాలనీలో నిర్మాణం అవుతున్న చర్చికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ విరాళం అందించింది. ఆ సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా 50 వేలు రూపాయల ఆర్థికసహాయం అందించారు.ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ ధ్యాత్మిక కార్యక్రమాలకు తమ సంస్థ ఇతోధికంగా సాయం చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ చర్చి నిర్మాణం జరుగుతున్న తన వంతు సహాయ సహకారం తమ సంస్థ ద్వారా అందిస్తానన్నారు యేసు ఉన్నాడు కాబట్టే క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అంటున్నారని ఈ పండగ మాసంలో చర్చి నిర్మాణానికి నా వంతుగా నేను సాయపడుతున్నానంటే అది కేవలం జీసస్ పుణ్యమే జీసస్ లోక రక్షకుడుని ఆయన ఆజ్ఞ నరకే ప్రపంచంలో ఎన్నో చర్చిలు క్రిస్టియన్ మతం ఇంత డెవలప్ కావడానికి చిలకలూరిపేటలో ఏం జేఏ సంస్థ ద్వారా ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా పోయిందన్నారు క్రిస్టియన్ మత పెద్దలను నేను ఎంతగానో గౌరవిస్తాను. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కావూరు వైసీపీ నాయకులు కక్కెర శ్రీనివాసరావు, పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్:కార్తీకపౌర్ణమి వేడుకలను మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్‌లోని శివాలయం, సీతారామాలయం, భైరవుని పాడు గ్రామంలోని శివ నాగేంద్ర లక్ష్మీ నరసంహస్వామి ఆలయం,కాలభైరవేశ్వర ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు.దేవాలయాల్లో లక్ష ఒత్తుల దీపార్చన, జ్వాలాతోరణం పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయ అర్చకుల అధ్వర్యంలో స్వామి వారికి సహస్రనామం, తులసిపూజ,విశేషార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కృష్ణా నదిలో స్నానమారించి భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్షలు చేపట్టారు.ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు జూనూతల నర్సింహమూర్తి, ప్రశాంత శర్మ, గుడిపూడి బ్రాహ్మ చార్యులు, సైదయ్య స్వామి, బోయా లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పవిత్రమైనది

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:భారత రాజ్యాంగం అన్ని మతాలకు, అన్ని కులాలకు అన్ని ప్రాంతాలకు పవిత్ర గ్రంథం అని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. భారతదేశ 74 వ రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిటపట చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా చక్రధర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ విశిష్టతను తెలిపే స్లొగన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం మహేశ్వర్ రెడ్డి, జి వెంకటేష్ గురవయ్య, రాణి, జ్యోతి, లక్ష్మీ, దుర్గ, ప్రసన్న తదితరులు ఉన్నారు.

**ఎస్ కే బి ఆర్ కళాశాలలో...**

పట్టణంలోని స్థానిక శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి డిగ్రీ కళాశాలలో ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు రాజ్యాంగ గూర్చి చర్చించారు. చాపకూడు సిద్ధాంత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేటలో....**

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరిగింది. ఇందులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధులు పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. సచివా లయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్: వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్రప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కార్యక్రమం మాచర్ల రూరల్ పరిధి కంభంపాడు, గన్నవరం గ్రామాలలో ఎంపీడీవో సరోజినీదేవి ఆధ్వర్యంలో ఆదివారం జరి గింది. గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అనంతరం మెడికల్ క్యాంపును నిర్వహించారు. భారత రాజ్యాంగం ఆమోదం దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులతో సాంస్కృతిక నృత్యాలు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎం.ఈ.ఓలు నాగయ్య, అల్లి సురేష్, ఈవోపీఆర్డి కోటేశ్వరరావు, సర్పంచ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.